:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (10.04.2021)

**01.** పల్లవి : పెరిగినాడు చూడరో పెద్ద హనుమంతుడు ।
పరగి నానా విద్యల బలవంతుడు ॥ ॥ పెరిగినాడు ॥

**02.** చరణం : రక్కసుల పాలికి రణరంగ శూరుడు ।
వెక్కసపు ఏకాంగ వీరుడు ।
దిక్కులకు సంజీవి తెచ్చిన ధీరుడు ।
అక్కజమైనట్టి ఆకారుడు ॥ ॥ పెరిగినాడు ॥

**03.** చరణం : లలిమీరిన యట్టి లావుల భీముడు ।
బలు కపికుల సార్వభౌముడు ।
నెలకొన్న లంకా నిర్ధూమధాముడు ।
తలపున శ్రీరాము నాత్మారాముడు ॥ ॥ పెరిగినాడు ॥

**04.** చరణం : దేవకార్యముల దిక్కువరేణ్యుడు ।
భావింపగల తపః ఫల పుణ్యుడు ।
శ్రీ వేంకటేశ్వర సేవాగ్రగణ్యుడు ।
సావధానుడు సర్వశరణ్యుడు ॥ ॥ పెరిగినాడు ॥

- - -